


పి.యస్.నారాయణ

# ఆంతరంగిక స్వప్నం

**భద్రాచలం మామయ్య పొద్దున్నే గుంటూరునుంచి ఫోన్ చేశాడు. మధ్యాహ్నం ఇంటర్‌సిటీలో అత్తయ్యను తీసుకుని హైదరాబాద్ బయలుదేరుతున్నాడట. ఇవ్వాళ నేనైతే స్టేషనుకు రానక్కర్లేదు కానీ, రేపు శనివారం సెలవు పెడితే - నలుగురైదుగురు పెళ్లికొడుకుల అడ్రసులున్నాయట - రాధమ్మ కోసరం. రేపు, ఎల్లుండి హైదరాబాద్ మహానగరంలో ఆ నాలుగు అడ్రసుముక్కలు పట్టుకుని నాలుగు దిక్కులూ చెరిగివేయాలట!**

భద్రాచలం మామయ్యకన్నా, ఆయన పని కన్నా ఎక్కువా నా బోడి ఉద్యోగం! అందునా ఆయనగారి ఒక్కగానొక్క కూతురుకు - అపరంజి బొమ్మ సంబంధం వెతకటానికి మించి ఆయనకు నేను చేయగలిగిన సహాయం మరొకటేమున్నది?

'నిరభ్యంతరంగా! ఆనందంగా. అంతకన్నా నాకు కావాల్సిందేమున్నది?' అంటూ మాటమీద మాట భరోసాగా ఆయనకు ఇచ్చేసి ఫోను పెట్టేశాను.

ఆ రాత్రి సరిగ్గా ఏడుగంటలకు మా ఇంటి ముందు ఆటో ఆగింది.

అందులోనుంచి భద్రాచలం మామయ్య, అత్తయ్య దిగారు.

* * *

భద్రాచలం మామయ్య అంటే ఆయన పేరు భద్రాచలం కాదు. ఆయన ఇరవైయ్యేళ్ల క్రితం ఉద్యోగరీత్యా భద్రాచలంలో ఉన్నాడు. అప్పటి నుండి ఆయన్ను నేను భద్రాచలం మామయ్య అనే పిలవటం అలవాటయింది.

అరవైపైనే ఉంటుంది వయస్సు. దబ్బపండు లాంటి శరీరం. ఎప్పుడూ నవ్వుతూనే ఉండే మొహం. కలుపుగోలుతనం మాటలు ... ఎవరైనా ఏదైనా అంటే చురుక్కుమనే కొంటె సమాధానాలు. అంతేకాదు, ఆయన ఎక్కడ ఉంటే అక్కడ నవ్వుల వెన్నెల.

ఆయనకు సరిజోడీ మా అత్తయ్య.

"రాధమ్మను కూడా తీసుకురావాల్సింది!" అన్నాను నేను.

"నాకు హైదరాబాద్‌లో అడ్డరోడ్లు, నిలువు రోడ్లు తెలియవు. నువ్వు నాకు తోడువుండక తప్పదు. ఆటోవాళ్లు నలుగురునిఎక్కనీయరు కదా!" నవ్వాడు.

"పెళ్లి సంబంధాలకు దాన్ని కూడా తీసుకు వెళతామేమిటి?"

"ఊరికినే తిని కూర్చోవటానికి తీసుకువచ్చే దానికంటే అక్కడ ఇంటికి కాపలా అయినా ఉం

### కాదు...

ఉషా: ఇదిగో...మీ కుర్రాడిని కొంచెం అదుపులో పెట్టుకోండి. మా ఇంట్లో ఉన్న టీవీమీద రాయి విసిరాడు.

గౌరి: రాయి టీవీకి తగిలిందా?

ఉషా: ఊహూఁ...కొంచెంలో తప్పిపోయింది.

గౌరి: అలాగయితే అది మా కుర్రాడు విసిరింది కాదు.

**- చందూ వంశీ**, నంద్యాల

టుంది. ఇంటికి తాళం కొన్ని గంటలు మాత్రమే రక్ష ... అంతకు మించిందో ఆ కొంప దొంగలకు శ్రీరామరక్ష!''

"చిన్నపిల్ల ఒక్కతే ఉండొద్దా, మామయ్యా!''

"మంచిసంబంధం దొరక్క పెళ్లిచేయలేదు కానీ, లేకపోతే ఈపాటికి అది తల్లై కూర్చుండేది!'

"నువ్వు చెప్పింది బాగున్నది కానీ, ఎవరైనా దాన్ని చూస్తానంటే ...?'

"మనం కనబడ్డ మర్నాడే వచ్చేసి దాన్ని చూస్తామంటారేమిటి? మనం ఫొటో, జాతకం ఇచ్చి, వాళ్ల వివరాలు కనుక్కుని వస్తాం. వాళ్లకు, మనకు అన్నీ నచ్చాలి. ఆపైన మనం వాళ్ల గురించి సి.ఐ.డి. పని చేయాలి. రిపోర్టు సరిగ్గా రావాలి ... వాళ్ల అంతస్తు మన అంతస్తుకు సరితూగుతుందనుకుంటే అప్పుడు అమ్మాయిని చూడటానికి వాళ్లను ఆహ్వానిస్తాం. రాధమ్మను చూడటందాకా వచ్చిందీ అంటే ఆ సంబంధం ఖాయం అయిందీ అన్న మాటే! దాన్ని చూసి కాదు అనే కుంక ఎవడైనా ఉంటాడా?'' ఆయన మాటల్లో కించిత్ గర్వం పొడ చూపిందీ అంటే అది రాధ అందానికి అక్షరాలా ధ్రువపత్రమే కానీ, ఆయన పొగరు మాత్రం కాదు.

ఉదయాన పదిగంటలప్పుడు భోజనంచేసి బయల్దేరుతుంటే అత్తయ్య పక్కకు పిలిచి చెప్పింది - "ఆయనకేం తెలియదు. కాస్త వివరాలన్నీ నువ్వే అడుగు -ఉద్యోగమేమిటి? జీతమెంత? వెనుక ఆస్తిపాస్తులేమైనా ఉన్నాయా?''

తమ భర్తలంత తెలివితక్కువవాళ్లు ఈ ప్రపంచంలో ఎవ్వరూ ఉండరని గృహిణులు అనుకోవడం మన దౌర్భాగ్యం!

అసలు మా అత్తయ్య గూడా మాతో రావాల్సిందే గానీ, మాఅమ్మ పొద్దున్నే ఓపుల్ల వేసింది. "అది గాదే అలివేలూ! శుభమా అని పెళ్లి సంబంధాల కెళుతూ ముగ్గురు ఎట్లా వెడతారే ... అది ముడిపడేనా?'' అని ఓ దీర్ఘం తీయటంతో ఆమె మాటలకు కాళ్లు వచ్చి, ప్రయాణమవుతున్న అత్తయ్యకు అడ్డంగా నిలబడినాయి.

"సరే, చేసేదేమున్నది... అనుమానం రానేకూడదు. వచ్చిందంటే తరువాత దాన్ని కాదూ అనకూడదు. ఎక్కడ ఏం సంప్రదించాల్సి వచ్చినా ఫోనే శరణ్యం! అలివేలూ! ఓ దృష్టి ఫోనుమీద వేసి కదలకుండా ఎదురుగ్గాకూర్చో. కాదూ అని ఏ మూలో పడుకున్నావో, ఆపసోపాలు పడుతూ లేచి వచ్చేటప్పటికి ఆ తొంభయిసెకండ్లు దాటిపోతుంది. ఆ ఫోను వాడికి మరిన్నిడబ్బులు మేం కట్టాల్సి వస్తుంది!'' మామయ్య అత్తయ్య లావుపాటి శరీరంమీద ఓ చెణుకు వేసి బయటపడ్డాడు.

మొదటి చిరునామా బంజారాహిల్స్. అపశకునం మాట అని అనుకున్నా అనుకోనీయ్! బంజారాహిల్స్ సంబంధమంటే మనకు అందుబాటులోనిదేనా అని అనుమానం నాకు రాగా, అదే ఆయన్ను ప్రశ్నించాను.

"మనకు మాత్రం ఏం తక్కువయింది?'' అన్నాడు ధీమాగా మామయ్య.

"సరే, పద.''

ఆటో దొరికితేనా? పదెక్కువ ఇస్తావా, ఇరవై ఎక్కువ ఇస్తావా ... ఇదీ వరస!

మామయ్యకు తిక్కరేగి, "బంజారాహిల్స్ వాళ్లు మనకంటే పైఅంతస్తు వాళ్లలా మాట్లాడావు కదా! ఆటో వద్దు, కారు మాట్లాడు సాయంత్రందాకా. వీలయినన్ని అడ్రసులు ఇవ్వాళ లాగిస్తే, రేపు కొత్తవాటికి వేట ప్రారంభించవచ్చు!'' అన్నాడు.

మామయ్య అంతరార్థం అర్థమయింది. ఈనాడు హోదాకే కొలమానం ప్రతిదానికీ. ఎంత గొప్ప సంప్రదాయపు కుటుంబమయితేనేం ఎవరిక్కావాలి? బోడిసంప్రదాయాలు కోసుకుతింటామా? కొబ్బరిపచ్చడిలానూరి తుంగలోతొక్కితేసరి!

మా ఇంటికి దగ్గరలోనే ఉన్నది కార్లు అద్దెకిచ్చే ఆఫీసు. వెళ్లి నాలుగుగంటలకుగాను ఒకదాన్ని మాట్లాడుకుని ఎక్కి కూర్చున్నాం.

సరిగ్గా ముప్పయినిముషాలకు మాకు కావాల్సిన ఇంటిముందు మా తెల్లఅంబాసిడర్ ఆగింది. ముందుగా రాజీవ్‌లా మామయ్య, ఆ వెనుక మంత్రి మహాశయుడిలా నేనూ దిగాం ఆ బంగళా ముందు.

గేటుమీదుగా బోగన్‌విల్లా పూలతీగ. గేటు నుంచి లోపలదాకా పూలకుండీలు ... అందులో రకరకాలు గులాబీలు. ముందుగా చిన్న లాన్, ఓ చిన్న కారు పట్టేటంత పోర్టికో. ముందునుంచి ఆ ఇల్లు చూడముచ్చటగా చాలా బాగున్నది.

గేటుకు 'కుక్క ఉన్నది జాగ్రత్త' అనే బోర్డు ఉన్నదేమోనని జాగ్రత్తగా పరిశీలించి, లేకపోవడంతో ధైర్యంగా లోపల కాలు పెట్టాం.

తలుపు వేసి ఉండడంతో కాలింగ్‌బెల్ నొక్కాను. ఓ అరనిముషం తర్వాత లోపల మనుషుల కదలిక, ఘడియ తీస్తున్న చప్పుడు... ఆ పైన తలుపులు తెరుచుకున్నాయి.

"ఎవరు కావాలండీ?'' ఓ పదిహేనేళ్ల పిల్ల - చామనచాయ రంగులో, కత్తిరించిన జుట్టుతో, గులాబీరంగు మాక్సీలో.

"కామేశ్వరరావుగారు కావాలండీ!'' నేనే అన్నాను.

"మీ పేరు?''

భద్రాచలం మామయ్య పేరు చెప్పి, "గుంటూరు నుంచి వచ్చామని చెప్పండి!'' అన్నాను.

"అలాగే, లోపలకువచ్చి కూర్చోండి. తాతగారు పూజలో ఉన్నారు!'' చిన్నపిల్లయినా ఆ అమ్మాయి చిరునవ్వుతో ఆహ్వానించిన తీరు నన్ను ముగ్ధుణ్ని చేసింది.

అంత పెద్దహాల్లో ఒక పక్కగా వేసివున్న అందమైన సోఫాలో మేం ఇద్దరం కూర్చున్నాం. మా మామయ్య ఆ హాలుని, ఆ హాలు అలంకరణని, ఆ హాలుకు అనుకుని ఉన్న గదుల్ని, తత్రాపి అందులోని మనుషుల్ని ఊహించుకుంటూ ఆ పైన ఓ రూపమేర్పరుచుకుంటూ వాళ్ల అంతస్తును అంచనా వేస్తున్నట్లుగా కళ్లుమూసుకున్నాడు.

రెండునిముషాల్లోనే ఓ పనిపిల్లవాడు చల్లని మంచినీళ్లతో నిండిన గాజుగ్లాసులు మా ముందుంచినప్పుడు మామయ్య మొహం కొద్దిగా చిట్లించినట్లుగా కనబడడంతో ఆయనలోని భావం నాకు అర్థమయింది.

నీకు ఎంత డబ్బు ఉన్నదీ అని కాదురా భడవా ఎవరైనా చూసేది - అతిథిని నువ్వెంతగా గౌరవిస్తావనేది నీ సంస్కారాన్ని తెలియబరుస్తుంది. నువ్విచ్చే ఆ మంచినీళ్లే నీఇంటిమనిషి ఇవ్వడంలో హుందాతనం! నీ పనివాళ్లు ఇవ్వటంలో లేదు!

నేను గ్లాసు తీసుకుని తాగాను కానీ, మామయ్య తీసుకోలేదు.

"అంకుల్! మీరు కాఫీతాగుతారా, టీ తాగుతారా?'' ఆ పిల్లే మళ్లా వచ్చి అడిగింది.

"ఏమీ వద్దమ్మా! మంచినీళ్లు పంపించావు కదా! చాలా థాంక్స్!" ఆయనతో వచ్చిన చిక్కే అది. ఆయనకు ఇష్టంలేనిది జరిగినప్పుడు మనసులో దాచుకుని మౌనంగా ఉండలేడు. అదీ ఓ బలహీనతే!

ఆ అమ్మాయే మా ముందు రెండుమూడు రకాల పేపర్లు పడేసి లోపలకు వెళ్లిపోయింది.

తరువాత పావుగంటకు అడ్డకట్టుమీద ఉన్న కామేశ్వరరావుగారు మొఖంమీద వీబూధి రేఖలతో మా ముందు ప్రత్యక్షమయ్యారు.

మామయ్య, నేను లేచి నిలబడ్డాం.

'నా పేరు భవానీశంకరం.వీడు మా మేనల్లుడు శంకరం! ఇక్కడే స్టేట్‌బాంక్‌ఆఫ్ హైదరాబాదులో ఆఫీసరుగా చేస్తున్నాడు. నేను గుంటూరు నుంచి వచ్చాను. నన్ను మీపెదనాన్నగారి మేనల్లుడు గుర్నాథరావు మిమ్మల్ని కలవమని పంపాడు.'

"ఏ విషయంలో?"

"మీ అబ్బాయి పెళ్లికి ఉన్నట్లుగా చెప్పాడు. నేను అమ్మాయితండ్రిని!" అన్నాడు నవ్వి మామయ్య.

"కూర్చోండి!" ఆయన మా ఎదురుసోఫాలో కూర్చుంటూ అన్నాడు.

మేం ఇద్దరం తిరిగి మా స్థానాల్లో కూర్చున్నాం.

"మా గుర్నాథం మీకెలా తెలుసు?"

"ఆయన మాపక్కింట్లోనే ఉంటారు. నా భార్యకూ, వారి భార్యకూ స్నేహమేర్పడింది. అలా మాకు పరిచయాలేర్పడినాయి."

'మా గురించి అతను మీకు చెప్పే ఉంటాడు.'

"చెప్పాడు. మీకూ, వారికీ ఉన్న బంధుత్వం, ఆ పైన మీ గోత్రాదులూ, మీ కుటుంబవివరాలు ... అంటే మీకు ముగ్గురుఅబ్బాయిలనీ, ఒక అమ్మాయని ... ఆ అమ్మాయికి పెళ్లయి అమెరికాలో ఉన్నదనిన్నూ...!"

"మీ అమ్మాయి బయోడాటా తెచ్చారా?"

మామయ్య ఒక్క క్షణం ఆగి, "నేనే స్వయంగా వివరాలు చెబుతానుగదా అని రాసుకురాలేదు ... ఫొటో, జాతకం తెచ్చాను."

"అంటే ... మీరు చెప్పినవన్నీ నేను రాసుకోవాలన్నమాట!"

ఆయన మాటలకు తడబడటం నావంతయింది. దాన్ని కప్పిపుచ్చుకుంటూ "ఓ కాగితం ఇప్పిస్తే... నేను రాసిస్తానులెండి!" అన్నాను.

"నాకు మరో ఉద్దేశ్యం ఏమీ లేదు. మీరు రాచ్చిన కాగితాన్ని నేను వెంటనే ఫాక్స్‌లో మా అబ్బాయికి పంపగలుగుతాను. వాడు ఈ రోజు అమెరికాలో, రేపు ఇంగ్లండులో ... ఎల్లుండి సింగపూర్‌లోనో, స్విట్జర్‌లాండ్‌లోనో ఉంటాడు!" ఆయన నవ్వాడు. ఆ మాట చెబుతూ చాలా గర్వంగా నవ్వినట్లనిపించింది.

మామయ్య మనకేం తక్కువ అని నాతో అననైతే అన్నాడు కానీ, ఇది వాళ్ల కూ, మనకూ కలిసే సంబంధం కాదూ అని నామనస్సు ఎందుకో పదే పదే ఘోషిస్తోంది.

"అమ్మాయి ఏం చదివింది" ఆయన అడిగారు. అడుగుతూనే, "పాపా! వచ్చినవారికి కాఫీ ఏర్పాట్లు చేస్తున్నావా?" అన్నారు పెద్దగా.

"అక్కర్లేదండీ! అడిగితే వద్దన్నాం!" నేనే అన్నాను.

"అలాగా ... ఆ పాప నా మనుమరాలండీ! మా అమ్మాయి కూతురు. అమెరికా నుండి సెలవు లిచ్చినప్పుడల్లా ఇక్కడకు వస్తుంటుంది. మన భాషను, సంస్కృతిని మర్చిపోకుండా ఉండేటందుకు గాను నేనే అలా ఏర్పాటు చేశాను. మంచి తెలివిగల పిల్ల!" ఆయన కళ్లు మెరుస్తున్నాయి.

"చాలా మంచి ఆలోచన!" మామయ్య కళ్లు మూసి తెరుస్తూ అన్నాడు - "మా అమ్మాయి ఎమ్మెస్సీ ఫైనల్ ఇయర్‌లో ఉన్నదండీ!"

ఆయన పెద్దగా నవ్వాడు. ఆ నవ్వు నా కెందుకో మామయ్య మాటలను ఎగతాళి చేస్తున్నట్లుగా అనిపించింది.

"మీ కుటుంబ వివరాలు?"

"మాది చాలాచిన్న కుటుంబం. నేను, మా ఆవిడా, మా అమ్మాయి!" ఆయనకు అలా చెప్పుకోవటంలో అదో గర్వం - నా ఆస్తికి రాణి అదే అన్నట్లుగా ఉంటుంది ఆయన కంఠం.

మామయ్య మాటకు ఆయన మొహం విశాలమైనప్పుడు - ఆయన ప్రసన్నతను వ్యక్తం చేశాడా అనిపించింది.


"అబ్బాయి ఏం చేస్తుంటాడు?" మామయ్య అడిగాడు.


ఆయన ఆయన ఒక్క క్షణం మామయ్య ఏదో వ్యర్థప్రశ్న వేసినట్లుగా కళ్లు చికిలించి చూసి, "మల్టీ నేషనల్ మార్కెటింగ్‌లో ఎగ్జిక్యూటివ్!" అన్నాడు. "నేను చెప్పాను గదండీ ... ఇవాళ అమెరికా ... రేపు ఆఫ్రికా ... ఎల్లుండి మరోటి మరోటి. రోజుకో దేశం. మనం గుంటూరు విజయవాడ తిరిగినట్లుగా. మల్టీ నేషనల్ అంటే అదే గదా!"

మేం అంటే చాలా చిన్నచూపు ఆ కంఠంలో స్పష్టంగా కనబడింది నాకు.

"అంతేకాదు, ఇన్ని దేశాలు పట్టి తిరుగుతుంటాడా, అయినా పొద్దున్నే స్నానం చేయటం ఆలస్యం బొట్టు పెట్టుకుని, పెట్టెలో పెట్టుకెళ్లిన దేవుడి ఫొటోకు దణ్ణం పెట్టుకోందే కాలు బయటపెట్టడు! ఆపైన కాలు బయట పెట్టింతరువాత తిరిగా గదిలో కాలు పెట్టేటంతవరకూ తల ఎత్తడు. ఇక అలవాట్లంటారా ... ఇన్ని దేశాలు తిరిగినా ఒక్క చెడుఅలవాటు కూడా లేదు. వక్కపలుకు కూడా -భోజనం తరువాత అయినాసరే- వేసుకోడు అంటే వాడి అలవాట్లలోని నిష్ఠ అర్థం చేసుకోండి. అంతే కాదు, మామాట అంటే వాడికి వేదవాక్కు!"

నేను ఆయన మాటల్ని త్రాసులో పెట్టి, డబ్బుతో తూచి తెలుసుకోవాల న్నట్లుగా, "జీతమెంత ఉంటుందండీ?" అన్నాను - మా అత్తయ్య నామీద ఉంచిన భారానికి సమయం ఆసన్నమయినట్లుగా ముందుకు వంగి.






## మోటార్‌సైకిల్

**1885లో** గాట్‌లిబ్ డెయిమ్లర్ మొట్టమొదటి మోటార్ సైకిల్‌ను రూపొందించాడు. ఆయన కొడుకు పాల్ ఆరు మైళ్ల దూరం దాన్ని ఎక్కి తిరిగాడు. నిజానికి డెయిమ్లర్ మోటార్‌సైకిల్‌ను తయారుచేయాలని చేయలేదు. మొదట కొత్తగా రూపొందించబడిన పెట్రోల్ యంత్రాన్ని పరీక్షించే నిమిత్తం మోటార్ సైకిల్‌ను తయారుచేశాడు. తర్వాత దానికి కర్రతో చేసిన ఫ్రేమ్‌ను బిగించాడు. 1894 వరకూ మొదటిసారి తయారైన మోటార్ సైకిల్ ప్రజలలో అమ్మకానికి రాలేదు. జర్మనీకి చెందిన మునిచ్, హిల్డబ్రాండ్ ఎ వ్ ముల్లర్ కంపెనీ దీన్ని రూపొందించింది. ఆ తర్వాత అదే సంవత్సరం ఫ్రాన్స్‌కు చెందిన అలెగ్జాండర్ డెరెక్ కంపెనీ మోటార్ సైకిళ్ల ఉత్పత్తిని ప్రారంభించింది.

**- పి.ఎం. సుందరరావు**

ఆయన విసురుగా నా వంక చూచాడు. నుదురు చిట్లించాడు. ఆ కళ్లలోని తీక్షణత నన్ను క్షణం వివశుణ్ణి చేసింది.

నేనేమైనా తప్పు మాట్లాడానా - అన్నట్లుగా నన్ను నేను ప్రశ్నించుకున్నాను.

"ఏం మాట్లాడుతున్నారు మీరు?" తూటాల్లా పేలినయి నా మొహంమీద ఆ మాటలు.

నాకేం అర్థం కాలేదు - ఆయనకు ఆగ్రహం అంతగా ఎందుకు వచ్చిందో?

"క్షమించాలి ... నేను అడిగినదాంట్లో తప్పేమైనా ఉన్నదా?" సగం చచ్చి అడిగాను - ఒకవైపు చిర్రెత్తుకొస్తున్నా.

మామయ్య ఎంతో ఆశగా వచ్చిన ఆ సంబంధాన్ని నా ఒక్క పిచ్చిప్రశ్నతో చెడగొట్టాను అంటే, నిజంగా అదే జరిగితే - జీవితాంతం నేనా మనస్తాపంతో కుంగిపోవాల్సి ఉంటుంది.

"తప్పా ... తప్పున్నరా ...! నన్ను వెధవను చేయటానికేగా మీరా ప్రశ్న వేసింది!" ఆయన కంఠంలో ఏ మాత్రం మార్పు లేదు. కాగా, పోగా ఇంకా కత్తులకు పదును పెడుతున్నట్లే ఉన్నది.

నాకు బొడ్డుదగ్గర నుంచి కోపమొస్తున్నా పక్కనున్న మామయ్య మొహం చూచి నిగ్రహించుకుంటున్నాను. అయినా నాకూ, నా మాటకు భరోసాగా మామయ్య నోరువిప్పితేనా ..? ఆయన ఉద్దేశ్యమేమిటో నాకు అర్థం కావటంలేదు. అసలు ఆయన ఈలాంటి సమయాలల్లో మౌనాన్ని ఆశ్రయించే మనిషి కాదు.

అందుకా అత్తయ్య చెప్పగా అడిగిన ప్రశ్న అది - నన్ను సమర్థించవలసిన మామయ్య నిమ్మకు నీరెత్తినట్లుగా కూర్చున్నాడూ అంటే - ఆయన తన ఆయుధాలను సమాయత్తపరుస్తున్నాడనుకోవాలా - లేక అంత అంతస్థులోని సంబంధాన్ని నేను తన కూతురుకి కాకుండా చేస్తున్నానని కుతకుతలాడిపోతున్నాడా?

మామయ్య సంగతి తరువాత. ముందు ఈ విపత్కర పరిస్థితి నుండి బయటపడాలి. అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ అన్నట్లుగా - -క్షమించాలి .. ఏమీ అనుకోవద్దు!" అన్నాను పూర్తిగా చచ్చిపోతూ.

ఆ మాట అన్న తరువాత నాకు మామయ్య మీద గొంతువరకూ కోపం పెరిగిపోయిన మాట వాస్తవం.

"పదిలక్షల కట్నం ఇస్తామని వచ్చినవాళ్లే మా అబ్బాయి జీతమెంతో అడగలేదు. మీరు అడిగారు అంటే నా పరువును నిలువునాతీసేశారు అన్నమాటే ... మల్టీనేషనల్ అని చెప్పాను ... అర్థం చేసుకోవాలి! మల్టీనేషనల్ అంటే ఏమనుకుంటున్నారు? మల్టీ నేషనల్ అండీ ...!" దీర్ఘం తీశాడు.

ఏడ్వలేకపోయాడు - నేను లేచి బయటకు వచ్చేద్దామనుకుంటూండగా నా తొడమీద మామయ్య చేయి పడింది.

"సరే, చిన్నపిల్లవాడు...మిమ్మల్ని అర్థంచేసుకోలేక మీ అబ్బాయిజీతమెంత అని అడిగాడు. అసలు విషయానికి వద్దాం...ఇప్పుడేమంటారు?" వెనక్కువాలి కూర్చున్నవాడల్లా ముందుకు వంగాడు సోఫాలో. ఒక్కసారి పచ్చటి దబ్బపండులాంటి మొహాన్ని చేత్తో రుద్దుకున్నాడు.

"అనేందుకేమున్నదండీ!" ఆయనకు నా క్షమాపణలు కానీ, మామయ్య అనునయ వచనాలు కానీ ఏ మాత్రం స్వాంతన చేకూర్చలేదు. ఇంకా బుసకొడుతూనే, "మల్టీ నేషనల్ ఉద్యోగం చేసేవాడి గురించి మాట్లాడేటప్పుడు వెనుకా ముందూ ఆలోచించి మాట్లాడాలి. అసలు వాళ్ల జీతాలూ, జీవితాలూ వేరండీ ...! ఆ ప్రపంచం అందరికీ దొరకదు! మా అబ్బాయి నెలకు ఎన్నిగంటలు విమానంలో కూర్చుంటాడో మీకు తెలుసా ... ఇక జీతం ఎంతో తెలుసుకోవాలనుకునేవారు అది తెలుసుకుంటే గుండాగి చస్తారు! మల్టీనేషనల్ అంటే మజాకా అనుకున్నారా ... నభూతో నభ

విస్మృతి! అలాంటివాడు భర్త అవటానికి ఆ అమ్మాయి బంగారుపూలతో భగవంతుడిని పూజించి ఉండాలి గతజన్మలో ..." అన్నాడు.

ఆ వాక్ప్రవాహాన్ని ఆపేటందుకు ఏ ఆనకట్టలూ పనికిరావు అన్నట్లుగా ఉన్నది ఆ ధోరణి.

సరిగ్గా ఆ సమయంలో - కేబుల్ టీ.వీ.లో ప్రోగ్రాం మధ్య ప్రకటనలా ఫోను మోగింది.

మామయ్య సోఫాలో మళ్లా వెనక్కు వాలాడు.

నాకు అంత మెత్తటిసోఫాలో కూర్చున్నా ముళ్ల మీద కూర్చున్నట్లున్నది. ఈ బోడి మల్టీనేషనల్ సంబంధానికి నువ్వులూ, నీళ్లూ వదిలేసి ఎంత తొందరగా బయటపడితే మనస్సుకు అంత ప్రశాంతంగా ఉంటుంది!

ముసలాయన ఫోనెత్తాడు అదో తరహాగా ... బోడి స్టైల్ ...!

"హలో!"

చటుక్కున మౌత్‌పీస్‌ను ఎడంచేత్తో మూసి, "అబ్బాయి అండీ ... అబ్బాయి ... అమెరికా నుంచిట!" అన్నాడు. అంటూనే పెద్దగా, "పాపా! అందర్నీ పిలువు ...సుందరం మామయ్యనుంచి ఫోను ... త్వరగా రమ్మనమను!" హడావుడి పడుతూ స్పీకర్ ఆన్ చేశాడు.

"హలో!"

"హలో డాడ్!" అబ్బాయి కంఠం హాల్లో కంచు మోగినట్లుగా ధ్వనిస్తోంది.

"అంతా బాగున్నారా?"

"నువ్వెలా ఉన్నావు? ఎప్పుడొస్తున్నావు?"

"పదిరోజులు పడుతుంది, డాడ్! ఇటునుంచి బహుశా పారిస్ వెళ్లాల్సివస్తుందనుకుంటున్నా. అటు వెళ్తే ఇంకో రెండురోజులు."

ముసలాయన గర్వంగా ఒకసారి ఫోనువంక, ఆ పైన మావంక చూచి, "చెప్పు ... చెప్పు!" అన్నాడు. అప్పటికే ఇంట్లోజనమంతా అన్ని తలుపుల దగ్గరకూ వచ్చేశారు. ఇద్దరు కుర్రవాళ్లు వచ్చి మా పక్కనే సోఫాల్లో కూర్చున్నారు.

ముసలాయన పెద్దగా నవ్వాడు. "వారం రోజులయినా నువ్వెళ్లి ఆరునెలల్లా అనిపిస్తోంది మాకు. పారిస్ వెళ్లేముందు ఒకసారి కనబడి వెళ్లకూడదూ ... అమ్మ ఒకటే కలవరిస్తోంది!" ఆయన కళ్లెగరేస్తూ అన్నాడు - మధ్యలో తన బోడి పంథాలో మావైపుకు ఓ చూపు పారేసి.

"నాకూ రావాలనే ఉన్నది. మీతో ఓ ముఖ్య విషయం కూడా మాట్లాడాలి!"

"ఏమిటి ... ప్రమోషన్ వస్తోందా?"

"అది వచ్చే నెలలో ఖాయమనుకో! మరో సంగతి ..."

"గుడ్! చెప్పు ..."

"ఏం లేదు, డాడ్! నేను రోసీని పెళ్లి చేసుకుంటున్నాను."

"రోసీ ఎవరు?" ఆయన అఘాట్టుగా విన్న ఆ మాటకు కొరబోయినట్లుగా దగ్గి అన్నాడు. గొంతు తడిసి ముద్దయింది.

నేను సోఫాలో ఆత్రంగా ముందుకు వంగాను.

"జాంబియానుంచి వచ్చి ఇక్కడ సెటిల్ అయ్యారువాళ్లు. చాలా బాగుంటుంది. మంచి తెలివిగలఅమ్మాయి. మంచికుటుంబం. బాగా చదువుకున్నది ... మంచి కలుపుగోలుతనం గల అమ్మాయి. మిమ్మల్ని కూడా ఎప్పుడు చూద్దామా అని ఆత్రుత పడుతున్నది. యాభైవేల డాలర్లలో ఇక్కడ ఓ చిన్నఫ్లాట్ ఆ అమ్మాయి పేరున తీసుకుంటున్నాను. రేపెప్పుడయినా విడాకులాంటిది ఇవ్వాల్సి వస్తే ... ఆ అవసరం రాదనుకో - వస్తే, గిస్తే ఆ అమ్మాయికి కాస్త భరోసా ఉండాలి కదా! నేను చెప్పానులే మా పేరెంట్స్‌కి చెప్పకుండా పెళ్లి చేసుకోనని. రోసీకూడా వాళ్ల వాళ్లకు చెప్పాలి. మళ్లీ మూడురోజులకు ఫోను చేస్తాను. మీ అంగీకారం తెలియబరచండి. తరువాత మేరేజ్ డేట్ ... మేరేజ్ ఎక్కడ జరగాలి అన్నీ నిర్ణయించుకుందాం! ఫోను పెట్టేస్తున్నాను. ఇప్పటికే మీటరు ఇరవైడాలర్లు చూపిస్తోంది. మమ్మీకి నమస్కారాలు చెప్పు. ఇంట్లో అందరినీ అడిగానని చెప్పు!"

ముసలాడికి పక్షవాతం వచ్చినట్లుగా ఉన్నది. నోటమాట పెగలటంలేదు. ఒళ్లంతా చెమటలతో తడిసి ముద్దవుతోంది.

గొంతుపెగల్చుకుని అన్నాడు - "వెనుకా ముందూ ఆలోచించుకున్నావా?"

"వెనుకా ముందేమిటి, డాడ్! ఆ అమ్మాయి మల్టీనేషనల్లో పనిచేస్తుంటే! జీతమెంతో తెలుసా? సరేలే .. రోసీ ఎందుకో పిలుస్తోంది. మళ్లీ చేసినప్పుడు చెబుతాను. ఇంకో విషయం ... గుడ్ న్యూస్, డాడ్! మీరు ఆరు నెలల్లో గ్రాండ్ పా అవ్వబోతున్నారు. కంగ్రాట్స్!"

చేతిలో ఫోనును విసిరి టీపాయ్‌మీద పారేశాడు ఆయన. వెంటనే నీరసంగా లేచి నిలబడ్డాడు ఇక లోపలకు వెళ్లిపోవాలన్నట్లుగా.

ఇంకా ఒక్క క్షణం కూడా అక్కడ ఉండటం మహాపాపం అన్నట్లుగా నేను లేచి బయటకు అడుగులు వేయసాగాను.

మా భద్రాచలం మామయ్య ఒక్కసారి ఆపులించి లేచి నిలబడ్డాడు.

"మీ అంగీకారానికి మీ అబ్బాయి మూడు రోజులు టైం ఇచ్చాడు కదా ... ఆలోచించండి. మరోసారి తమరి దర్శనం చేసుకోమంటే చేసుకుంటాను."

నేను బయట కాలు పెట్టేశాను.

భద్రాచలం మామయ్య సంగతి నాకు తెలుసు. ఆయన ఒక పట్టాన ఆ ముసలాయన్ను వదలడు. ఇందాకటి నుంచి మా మీద ఆయన కురిపించిన అవమానపు జోరుకు ఈయన పూర్తిగా - దాని ఆనవాలు కూడా లేకుండా తుడిచివేస్తే కానీ కాలు బయటపెట్టడం ఇష్టముండని తత్వం ఆయనది.

ఇనుము బాగా కాలి ఉన్నప్పుడే సమ్మెట పోట్లు వేయాలన్నది ఆయన నేర్చుకున్న మొట్టమొదటి పాఠం!

